A9 NEWS TELANGANA

మన తెలుగు దిన పత్రిక
# ప్రజా గళం

R.NO. T/TG/2026/0111/2018/1268

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక 4 ఆదివారం 03 మే 2026 పేజీలు :08 వెల:రూ.5/-

## చర్చలు నిలిచిపోవడంతో యుద్ధ భయం



4 లో..

### పీఆర్సీపై కీలక నిర్ణయాలకు
# రంగం సిద్ధం

**ఉద్యోగుల సంక్షేమంపై సీఎం స్పష్టమైన హామీలు**
**100 రోజుల్లో రూ. 6 వేల కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు**
**ఉద్యోగ సంఘాలతో విస్తృత చర్చలు -- నిరసనలు ఉపసంహరణ**





హైదరాబాద్, మే 02 , మన ప్రజాగళం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పీఆర్సీ నివేదికను తక్షణమే అందించాలని అధికారుల కమిటీకి ఆదేశించినట్లు వెల్లడించారు. నివేదిక అందిన వెంటనే సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ), ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎం విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు ఎంపీలు, ఉద్యోగ సంఘాల

మిగతా 2 లో..

### గ్లోబల్ భాగస్వామ్యాలపై
# దృష్టి సారించిన భారత్

**న్యూఢిల్లీలో హెడ్ ఆఫ్ మిషన్స్ సదస్సులో పాల్గొన్న మోదీ**
**వాణిజ్యం, సాంకేతికతపై విస్తృత చర్చలు**
**ప్రవాస భారతీయులతో అనుబంధం బలోపేతం**

న్యూఢిల్లీ, మే 02 మన ప్రజాగళం

భారత్ గ్లోబల్ స్థాయిలో తన పాత్రను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నేపథ్యంలో, న్యూఢిల్లీలో జరిగిన హెడ్ ఆఫ్ మిషన్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సదస్సులో దేశ విదేశాంగ వ్యూహాలపై కీలక .



మిగతా 2 లో..

## ట్రాఫిక్ నిర్వహణపై డీజీపీ సీవీ ఆనంద్ సమీక్ష

- నాలుగు కమిషనరేట్ల ట్రాఫిక్ అధికారులతో కీలక సమావేశం
- ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సదుపాయాలపై దృష్టి
- రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు



హైదరాబాద్, మే 02 మన ప్రజాగళం

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి డీజీపీ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని నాలుగు కమిషనరేట్లకు

మిగతా 2 లో..

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతా

- మీట్ ది ప్రెస్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు
- "విద్య, వైద్యం ఉచితం కాకపోతే ప్రజలు ప్రశ్నించాలి"
- కేసీఆర్‌పై రాజకీయ విమర్శలే చేశానన్న స్పష్టీకరణ
- ప్రజల కోసం పోరాటమే లక్ష్యం

హైదరాబాద్, మే 02 మన ప్రజాగళం

బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్య, వైద్యం ప్రజలకు



మిగతా 2 లో..

## అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కౌంట్‌డౌన్ కార్యక్రమం

**కిషన్ రెడ్డి పాల్గొనడం విశేషం**
**వేలాది మందితో యోగా సాధన**
**ఆరోగ్యం--మనశ్శాంతికి యోగా ప్రాముఖ్యత**

రంగారెడ్డి జిల్లా, మే 02 మన ప్రజాగళం

అంతర్జాతీయ యోగా దినోత్సవం 12వ సంచికకు 50 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ



మిగతా 2 లో..


## వరంగల్‌లో మెగా టెక్స్టైల్ పార్క్ ప్రారంభానికి సిద్ధం



2 లో..

## సుప్రీంకోర్టులో మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ

**ఓట్ల లెక్కింపుపై ఈసీ నిర్ణయానికి మద్దతు**
**టీఎంసీ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం**



న్యూ ఢిల్లీ, మే 02 మన ప్రజాగళం

పశ్చిమబెంగాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌లో మమతా బెనర్జీకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపుకు సిబ్బందిని ఎంపిక చేసే విషయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం సరైనదేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపుకు కేంద్ర ప్రభుత్వ సిబ్బందినే నియమించాలనే ఎన్నికల సంఘం సర్క్యులర్‌పై టీఎంసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మొదట కలకత్తా

మిగతా 2 లో..

## పూణేలో చిన్నారిపై దారుణం..

**నాలుగేళ్ల బాలికపై అత్యాచారం, హత్య ఘటన**
**సీసీ దృశ్యాలతో బయటపడిన నేరం**
**ఆందోళనలకు దిగిన స్థానికులు, కఠిన చర్యల డిమాండ్**

పూణే, మే 02 మన ప్రజాగళం

మహారాష్ట్రలోని పూణే పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నాలుగేళ్ల చిన్నారిపై ఓ వృద్ధుడు



మిగతా 2 లో..

## బీఆర్ఎస్ బలోపేతంపై కేటీఆర్ దిశానిర్దేశం



**సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణంపై చర్చ**
**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లాలని సూచన**
**రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్న పిలుపు**

హైదరాబాద్, మే 02 మన ప్రజాగళం

2 లో..

## విలేఖరులు కావలెను...

విశేష ఆదరణతో దూసుకుపోతున్న తెలుగు దినపత్రిక "మన ప్రజాగళం" పత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు, మండలల్లా వారీగా.మరియు నియెజకవర్గ ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫర్లు కావాలెను.

వివరాలకు సంప్రదించవలసిన పోన్ నెంబరు.


9390 875876

# ఇరాన్ ఒప్పందంపై ట్రంప్ అసంతృప్తి

**చర్చలకు సిద్ధమని ఇరాన్ సంకేతాలు**
**సైనిక చర్యలపై అమెరికా నిర్ణయాలు**

వాషింగ్టన్, మే 02 మన ప్రజాగళం

డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందం అంశంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ చేసిన ప్రతిపాదనలు సంతృప్తికరంగా లేవని ఆయన స్పష్టం చేశారు. అయితే మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ చర్చలకు సిద్ధమని సంకేతాలు ఇవ్వడం గమనార్హం. దీంతో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. గత రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధ పరిస్థితిపై ఇంకా ప్రతిష్టంభన నెలకొంది. ఇరాన్--అమెరికా సంబంధాలపై అంతర్జాతీయ వేదికలలో విభిన్న



అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అమెరికా మిత్రదేశాలు ఈ అంశంపై భిన్న అభిప్రాయాలను వెల్లడించడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చుతోంది.ఇదే సమయంలో అమెరికా కొన్ని కీలక చర్యలకు దిగింది. జర్మనీలో ఉన్న సుమారు ఐదు వేల మంది సైనికులను ఉపసంహరించుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఇది యూరప్ భద్రతా వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా భావిస్తున్నారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రైడ్‌రిచ్ మెర్జ్ వైఖరిని ట్రంప్ ఇటీవల విమర్శించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల దిగ్బంధనం పైరసీ తరహాలో కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ఇరాన్ చర్యలు అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న ప్రతిపాదనలు అంగీకారయోగ్యం కావని ట్రంప్

మిగతా 2 లో..


# దేశవ్యాప్తంగా మొబైల్‌లలో ఎమర్జెన్సీ అలర్ట్ మోగింపు

**కొత్త విపత్తు హెచ్చరిక వ్యవస్థ పరీక్ష**
**సైలెంట్‌లోనూ వినిపించే ప్రత్యేక అలర్ట్**

న్యూఢిల్లీ, మే 02 మన ప్రజాగళం

దేశవ్యాప్తంగా కోట్లాది మంది మొబైల్ ఫోన్లలో అకస్మాత్తుగా ఎమర్జెన్సీ అలర్ట్ సందేశం వినిపించింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రిల్‌లో భాగంగా "ఎక్స్‌ట్రీమ్ సీవియర్ అలర్ట్" పేరుతో నోటిఫికేషన్ పంపించారు. భారీ శబ్దంతో పాటు వైబ్రేషన్ కలిగి ఉన్న ఈ సందేశం ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కొత్త తరహా సెల్ బ్రాడ్‌కాస్ట్ హెచ్చరిక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది. ఈ ప్రకారం ఉదయం 11.46 గంటలకు దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్లపై అలర్ట్ ప్రత్యక్షమైంది. ఫ్లాష్ సందేశంలా కనిపిస్తూ గట్టిగా ట్యూన్ వినిపించడం ప్రత్యేకంగా కనిపించింది. ఇది నిజమైన ప్రమాదం కాదని,

మిగతా 2 లో..



# యువతలో సరికొత్త మార్పు..



## అలాంటి పెళ్లికే ఓటు..

సాధారణంగా పెళ్లి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసుకుంటాం . కాబట్టి చాలా హుందాగా.. లగ్జరీగా వివాహం చేసుకోవాలని చాలామంది కలలు కంటారు.సాధారణంగా పెళ్లి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసుకుంటాం . కాబట్టి చాలా హుందాగా.. లగ్జరీగా వివాహం చేసుకోవాలని చాలామంది కలలు కంటారు. అలా పెళ్లి అంటే మూడు ముళ్లు.. ఏడడుగులు.. 2 మనసుల కలయిక.. పెళ్లి అంటే భాజా భజంత్రీలు.. బంధుమిత్రులు.. మామిడి తోరణాలు.. పిల్లల అల్లర్లు.. బావ మరదళ్ల సరదాలు.. పసందైన పిండి వంటలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో.. ఒకప్పుడు ఐదు రోజుల పాటు జరిగే ఈ పెళ్లిళ్లు ఇప్పుడు లక్షలు కాదు కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి మరి రెండు రోజుల్లోనే పెళ్లి తంతును పూర్తి చేస్తున్నారు. తల్లిదండ్రులు జీవితకాలం సంపాదించిన డబ్బును పెళ్లి పేరిట ఇలా వృధాగా ఒకటి, రెండు రోజుల్లో ఖర్చు చేయడం నిజంగా బాధాకరం అనే చెప్పాలి. అయితే ఇలా చేస్తేనే పెళ్లి అంటారా.. సింపుల్గా వివాహం చేసుకుంటే అది పెళ్లి కాదా.. ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలి అని ఈతరం యువత కంకణం కట్టుకుందేమో అనిపిస్తుంది. తాజాగా కొంతమంది యువత తమ పెళ్లి సందర్భంగా చేసిన పనులు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. లక్షల రూపాయలను వృధాగా ఖర్చు చేసి.. పెళ్లి చేసుకోవడం కంటే ఆ డబ్బులు ఇతరులకు ఉపయోగించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం ఉత్తమం అని నిరూపిస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఈమధ్య కాలంలో ఆదర్శ వివాహానికి యువత ఎక్కువగా ఓటు వేస్తున్నారు. అందులో భాగంగానే వివాహానికి ఖర్చు చేయాలనుకున్న డబ్బును తిరిగి సమాజానికి సేవగా ఇస్తున్నారు. ఇటీవల కేరళలోని ఇడుక్కి అనే ప్రాంతానికి చెందిన కలేష్ కుమార్ , సుజిత దంపతులు ఇలాగే తమ వివాహానికి వచ్చిన బహుమతులను వయనాడ్ కొండ చరియలు విరిగిపడిన ఘటన బాధితులకు సహాయంగా అందించారు. బబ్లు చౌదరి, భూమిక పాండే వెధర్భా ప్రాంతానికి చెందిన పేద రైతులు, వితంతు వివాహాలకు అయ్యే ఖర్చును తామే స్వయంగా భరిస్తున్నారు.పోలీస్ దంపతులైన మనోజ్ పాటిల్, సరితా లేఖర్ కూడా తమ వివాహానికి ఎటువంటి ఖర్చు చేయకుండా ఆ డబ్బును తమ గ్రామ ఉన్నత పాఠశాల, పబ్లిక్ లైబ్రరీకి విరాళాలు ఇచ్చారు. ఇక్కడ ఒక జంట వినూత్నంగా ఆలోచించి పేద పిల్లల చదువులకు కావాల్సిన డబ్బులు సమకూర్చారు. కాన్పూర్ లోని అమిత్, దీక్ష యాదవ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 11 మంది అనాధ పిల్లలను దత్తత తీసుకొని వారి చదువులకు అయ్యే పూర్తి ఖర్చులను తామే భరిస్తామని నిర్ణయించుకున్నారు. మరోవైపు ఐఆర్ఎస్ అధికారులైన చందన్ కుమార్, కృష్ణమూర్తిలు విభిన్నంగా తమ ఇంట్లోని పూజ గదిలోనే పెళ్లి చేసుకొని.. పెళ్లికి అవ్వాల్సిన ఖర్చు మొత్తాన్ని 20 మంది పిల్లలు చదువు కోసం కేటాయించారు. ఇలా ఎంతోమంది యువత.. సమాజంలో మార్పు కోసం పాటుపడుతూ జీవితంలో అత్యంత ఘనంగా జరుపుకోవాల్సిన వేడుకలను సింపుల్గా జరుపుకుంటూ.. వాటి ద్వారా మిగిలిన డబ్బును సమాజ శ్రేయస్సుకు ఉపయోగిస్తున్నారు. ఇక వారు అలా చేస్తున్నారు . వీరు ఇలా చేస్తున్నారు అని మనం ఎక్కడో పేపర్లో చదవడం కంటే మనలో కూడా ఇలాంటి మార్పు వస్తే సమాజం ఇంకా మెరుగు పడుతుంది అని చెప్పవచ్చు.. ఏది ఏమైనా రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు.. కాబట్టి ప్రతి ఒక్కరూ ముందడుగు వేస్తేనే సమాజం బాగుపడుతుంది అనడంలో సందేహం లేదు

# సోషల్ మీడియాలో మునిగి తేలుతున్న మనోళ్లు..



## వారానిక అన్ని గంటలా?

మనోళ్ల జీవనశైలి ఎంతలా మారిందన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది తాజాగా విడుదలైన రిపోర్టు.మనోళ్ల జీవనశైలి ఎంతలా మారిందన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది తాజాగా విడుదలైన రిపోర్టు. అందివచ్చిన సాంకేతికను అందిపుచ్చుకోవటం బాగానే ఉన్నా.. దాని మత్తులో కూరుకుపోతున్న షాకింగ్ నిజం కలవరపాటుకు గురి చేసేలా మారింది. మీడియాను కొంతకాలం క్రితం డామినేట్ చేసిన సోషల్ మీడియా.. ఇప్పుడు భారతీయుల్ని అంతకంతకూ తన వశం చేసుకున్నట్లుగా చెబుతున్నారు. అంతకంతకూ పెరుగుతున్న దీనికి బానిసలు మాదిరి మారుతున్నట్లుగా రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయి. ూశ్రీంశీ =ఝుఀ - జిగ్ జాగ్ కెరీర్ పై యువత ఆసక్తి.. అసలు ఏంటి మ్యాటర్? ూఀజవతీఅంవఎవత్ రోజు మొత్తంలో ఒక్క సోషల్ మీడియా కోసం భారతీయులు కేటాయిస్తున్న సమయం అక్షరాల 194 నిమిషాలు.. అంటే.. మూడుగంటలకు మించి అన్న మాట. ఇంత భారీగా మరే దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున సోషల్ మీడియాకు కనెక్టు అయిపోతున్నది లేదని పేర్కొంటున్నారు. తాజా నివేదిక ప్రకారం సగటు భారతీయులు ఆన్ లైన్ గేమ్ ల కోసం 46 నిమిషాలు.. ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లకు 44 నిమిషాలు కేటాయిస్తున్నట్లు చెబుతున్నారు. వీరు వినియోగిస్తున్న డేటా 2.06 మిలియన్లుగా వెల్లడైంది. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మొత్తం సోషల్ మీడియా కోసం వినియోగిస్తున్న సమయంలో వంద శాతం మొబైల్ ఫోన్ లేదంటే టాబ్లెట్ల ద్వారానే జరిగినట్లుగా పేర్కొన్నారు. ూశ్రీంశీ =ఝుఀ - భారత్‌లో రాష్ట్రాల సగటు ఆయుష్షు.. తెలుగు రాష్ట్రాల సంగతేంటి? ఓటీటీ కంటెంట్ కోసం మాత్రం గణాంకాలు కాస్త భిన్నంగా ఉన్నాయి. 68 శాతంమంది స్మార్ట్ ఫోన్లు లేదంటే టాబ్లెట్లు.. 4 శాతం మంది మాత్రం ల్యాప్ టాప్ లు.. పర్సనల్ కంప్యూటర్లు వాడగా.. 28 శాతం మంది మాత్రమే టీవీ లేదంటే హోం థియేటర్ ను వినియోగించటం గమనార్హం. మొత్తంగా వారానికి 22 గంటల పాటు సోషల్ మీడియాతో ఎంగేజ్ అయినట్లుగా పేర్కొన్నారు. నివేదికలో వాట్సాప్ కు ఎంత టైం వెచ్చిస్తున్నారన్నది పేర్కొనలేదు. దీంతో.. సోషల్ మీడియాకు ఖర్చు చేసే సమయానికి వాట్సాప్.. టెలిగ్రామ్ లాంటవి కలుపుకుంటే మరింత సమయాన్ని గడుపుతున్నట్లుగా తేలుతుంది. ఇదంతా చూస్తే.. స్మార్ట్ ఫోన్ వినియోగించే విషయంలో మనోళ్లు ఎంత క్రేజీగా తయారయ్యారో అర్థమవుతుంది. సోషల్ మీడియాలో గంటల తరబడి సమాయాన్ని కేటాయిస్తున్న వారిలో అత్యధికులు.. ఉచితంగానే సేవల్ని పొందుతున్నారు. ఒకవేళ.. సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం వినియోగం మీద ధరల బాదుడుకు తెరతీస్తే మాత్రం వీటి వినియోగం తగ్గుముఖం పట్టే వీలుందంటున్నారు. జీఎస్టీతో బాదేసే మోడీ సర్కారు.. వీటి ధరల్ని పెంచేయటం ద్వారా.. ఉత్పాదకతను పెంచే వీలుంది. అయినా.. అంతటి తీవ్రమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకునే అవకాశం ఉందంటారా? కాలానికి కామా లేదు...ప్రేమా లేదు ! లక్ష జీతం ఉన్నా సేవింగ్స్ సున్నా.. బెంగళూరులో ఎందుకిలా..! అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం!


# ఆన్ సెట్స్ తిండిలో కొత్త మలుపులు



చికెన్ ధమ్ బిరియాని, మటన్ బిరియాని, పావు బాజీలు తినే రోజులు పోయాయి. ఇప్పుడంతా హెల్త్ ఫుడ్ కి అలవాటు పడిపోతున్నారు. వైట్ రైస్ పూర్తిగా మానేస్తున్నారు. ఆయిల్ ఫుడ్స్ కి టాటా చెప్పేస్తున్నారు. అప్పనంగా దొరికేదే కదా అని ఏది పడితే అది తినేయడం లేదు. వాటి స్థానంలో పరిమిత ఆహారం పేరుతో చపాతీలు, బ్రౌన్ రైస్ వంటి ఆరోగ్యకర ఆహార విధానాన్ని అనుసరించే రోజులు వచ్చేశాయి. మోడ్రన్ లైఫ్ స్టయిల్ లో ఇదో కొత్త ట్రెండ్. కాస్త కాసుల గళగళలు ఉన్న చోటల్లా ఈ కొత్త ఆహారపు అలవాట్లు పురుడు పోసుకుంటున్నాయి. ఈ ట్రెండ్ ఇప్పుడు ఫిలింసర్కిల్స్ లోకి కూడా వచ్చి చేరింది. కార్మికుల స్థాయిలో ఆహారాన్ని ఎంపిక చేసుకునేంతటి అవకాశం లేదు కానీ, చిత్రయూనిట్ లో కీలకమైన డైరెక్షన్ డిపార్ట్మంట్, కెమెరా, స్టార్ల వరకూ అయితే కావాల్సిన తిండిని ఎంపిక చేసుకునే ఫ్లెక్సిబిలిటీ ఉంది. లంచ్ బ్రేక్ లో మామూలు బిరియానీల స్థానంలో బ్రౌన్ రైస్ ని ప్రిఫర్ చేస్తున్నారు. అలాగే నాన్ వెజిటేరియన్ లో గ్రిల్డ్ ఫిష్ కి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. వీటివల్ల ఆరోగ్యం చెక్కు చెదరదు. ఇతరత్రా తిండి పదార్థాల వల్ల ఆరోగ్యానికి కచ్ఛితంగా ముప్పు వాటిల్లుతోంది. భారతదేశపు పురుషుల జీవితం ఇంత కఠినమా.. ఆశ్చర్యపరుస్తున్న నగ్నసత్యం! స్పెర్మ్ క్వాలిటీ పై ఆసక్తికర రిపోర్ట్: వేసవి అపోహలకే చెక్! డిప్రెషన్ - ప్రాణాలు తీస్తుంది టీవీ చూస్తూ సెల్ ఫోన్ స్క్రోల్ చేస్తున్నారా .. అయితే ఇది చదవండి 30 ఏళ్ల తర్వాత జీవితాన్ని సంతృప్తిపరిచే 10 అంశాలివే! కాస్తా లౌక్యం నేర్చుకో బ్రో ! బిర్యానీ.. బంగారం.. ఐ ఫోన్స్.. న్యూ ఇయర్ రోజు మన వాళ్ళు ఏం చేశారంటే..! కాలానికి కామా లేదు...ప్రేమా లేదు ! లక్ష జీతం ఉన్నా సేవింగ్స్ సున్నా.. బెంగళూరులో ఎందుకిలా..!

# మానసిక ఒత్తిడి ఒకింత మంచిదే..!

స్ట్రెస్ మేనేజ్ మెంట్.. నేటి జీవన శైలిలో అందరూ నేర్చుకోవాల్సిన అంశం అయిపోయింది. ఇదొకు పట్టు సాధించాల్సిన సబ్జెక్టు అయిపోయింది. నేటి తరం వృత్తులు.. ఎదుర్కొంటున్న సమస్యలు.. మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి మానసిక ఒత్తిడులు అనేవి ఒకింత మంచివే..అని కూడా మరికొన్ని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఊరికి తిని తొంగొంటే.. మనిషికీ, గొడ్డుకీ తేడా లేదన్నట్టుగా.. ఏ మాత్రం ఒత్తిడి లేకపోయినా మనిషి జీవితానికి సార్థకం లేదని అంటున్నాయి ఈ విశ్లేషణలు.ఒత్తిడి అనేది అనేక వ్యాధులకు కారకం అవుతోంది. క్యాన్సర్ నుంచి జుట్టూడిపోవడం వరకూ అనేక అనారోగ్య ఇబ్బందులకు కారణం ఒత్తిడే అని సూత్రీకరించే వాళ్లు ఉన్నారు. అయితే తీవ్రమైన ఒత్తిడి వల్ల అలాంటి అనర్థాలు ఉన్నా.. కాస్తంత ఒత్తిడి ఉండటం వల్ల మాత్రం కొన్ని ప్రయోజనాలున్నాయి. అవేమిటంటే... ఒత్తడి అనేది విజయం వైపు తీసుకెళుతుంది అనేది నంబర్ వన్ పాయింట్. జీవితలక్ష్యాన్ని సాధించడంలో అయినా.. లేక చిన్న టాస్క్ ను కంప్లీట్ చేయడం లో అయినా.. కొంత ఒత్తిడి, టైమ్ బౌండ్ ఉండటం వల్ల మనిషి ఎక్కువగా శ్రమించే అవకాశాలుంటాయి. ఈ ఒత్తిడి మనిషిని ఎక్కువగా కష్టపడేలా చేస్తుంది. విజయం దిశగా నడిపిస్తుంది.అలాగే కొంత మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని మెరుగు పరిచే కణాలు ఉత్పత్తి అవుతాయని వైద్య శాస్త్ర పరిశోధనల్లో తేలింది. ఒక మనిషి ఉద్యోగ లేదా వ్యాపార జీవితంలో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటే అతడితో ఇంట్లో వాళ్ల బంధం పెరుగుతుందనేది మరో అధ్యయనం చెబుతున్న మాట. మనిషి కష్టపడుతుండటం.. వల్ల ఇంట్లో వాళ్లకు అతడి మీద ప్రేమానురాగాలు పెరుగుతాయని ఇది కూడా ఒత్తిడి వల్ల కలిగే సానుకూల ఫలితమేనని ఈ అధ్యయనకర్తలు విశ్లేషిస్తున్నారు. స్ట్రెస్ ను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో మనుషుల్లో చురుకుదనం పెరుగుతుందని... సమస్యల పరిష్కారానికి కొత్త శక్తి వస్తుందని.. చాకచక్యంగా వ్యవహరించే నేర్పు సమకూరుతుందని, ఒకవేళ మెంటల్ గా ఎలాంటి స్ట్రెస్ లేకపోతే.. మానసికంగా చాకచక్యంగా తీరును మనిషి మరిచిపోవచ్చు కూడా! కాబట్టి ఒత్తిడి ఒకింత మంచిదే అనుకోవాలి. అయితే మరీ ఎక్కువ స్ట్రెస్ ను మాత్రం నెత్తికెత్తుకోకూడదు సుమా!





# బ్రిస్క్ వాక్ తో బెనిఫిట్స్ ఎన్నో..!

నడక.. కాస్త వేగంగా. అది కూడా ఉదయం లేదా సాయంత్రం.. ప్రశాంతమైన వాతావరణం మధ్య.. ఇంతకు మించి శరీరానికి వేరే వ్యాయమం ఉండదు. బ్రిస్క్ వాక్ తో ఉండే బెనిఫిట్స్ అన్నీ ఇన్నీ కావు. వైద్యశాస్త్రం కూడా ధ్రువీకరించిన ప్రయోజనాలు ఇవి. నడకవల్ల కలిగే ప్రయోజనాలను పదే పదే చెప్పుకొన్న కూడా త్పులేదు. బ్రిస్క్ వాక్ తో అయితే ప్రయోజనాలు మరింత ఎక్కువ. ఇలా నడవడం వల్ల రక్తపోటు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గిపోతుంది. డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లను అడ్డుకోవడంలోనూ బ్రిస్క్ వాక్ కీలకపాత్ర పోషిస్తుంది. అంతేకాదు.. రోజూ ఇలా నడవడం వల్ల కండర, ఎముక పుష్టిపెరుగుతుంది. అలాగే నడకతో ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఈ రోజుల్లో ఒత్తిడి అనే విషయం ఎరగని వారు ఎవరూ ఉండరు. ఏదో ఒక సమస్య తాలూకు ఒత్తిడి ఎటువంటి వారికైనా తప్పదు. మరి వాకింగ్ తో ఆ సమస్యను కూడా నివారించుకోవచ్చు. ప్రతి రోజూ కొన్ని నిమిషాలు అయినా నడకను అలవాటు చేసుకోవాలి. దీని వల్ల కచ్చితంగా ప్రయోజనాలు ఉంటాయి. ూశ్రీంశీ =ఝుఀ - జిగ్ జాగ్ కెరీర్ పై యువత ఆసక్తి.. అసలు ఏంటి మ్యాటర్? ూఀజవతీఅంవఎవత్ నడకవల్ల శరీరానికి గొప్ప వ్యాయాయం లభిస్తుంది. దీని వల్ల అధిక కొవ్వు తగ్గిపోతుంది. నడుం చుట్టూరా టైర్లలా పెరిగిన కండ తగ్గుతుంది. చక్కటి శరీరాకృతి సొంతం అవుతుంది. మరి శరీరాకృతి ఇచ్చే ఆత్మవిశ్వాసం ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. అలాగే నడకవల్ల శృంగార భావనలు కూడా పెరుగుతాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. ఉదయం వేళ నడవడం వల్ల శృంగార సంబంధిత హార్మోన్లు ఉత్తేజితం అవుతాయని ఈ అధ్యయనం వివరిస్తుంది. ఇన్ని బెనిఫిట్స్ ఉన్నాయి నడకతో.. నడవండి మరి!

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం...

## పాల్గొన్న శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి....






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మన ప్రజాగలం. మే 2......**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని కే.బీ.ఆర్ కన్వెన్షన్ లో కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ 99 రోజుల ప్రణాళిక లో భాగంగా షాద్ ముబారక్ పథకాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వెనుకబడిన కుటుంబాలకు ఆర్థికంగా పెళ్లి ఖర్చుల భారం తగ్గుతుందని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆఫ్రికాలో భారత సైన్యం ప్రతిష్టాత్మక విన్యాసాలు ముగింపు

**ఫ్లింట్‌లాక్--2026లో భారత బలగాల సత్తా**

**అంతర్జాతీయ భద్రతలో భాగస్వామ్యం బలోపేతం**

**ఆఫ్రికా దేశాలతో సైనిక సహకారం విస్తరణ**

**అబిద్జాన్, మే 02**



బహుళ దేశాల ప్రత్యేక దళాల సంయుక్త విన్యాసం 'ఫ్లింట్‌లాక్--2026' విజయవంతంగా ముగిసింది. ఈ విన్యాసాలు కోట్ దివ్వార్లో నిర్వహించబడగా, భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆఫ్రికా దేశాలతో భారత రక్షణ సహకారం మరింత బలపడింది. ఈ విన్యాసాల్లో ప్రత్యేక ఆపరేషన్లపై విస్తృత శిక్షణలు నిర్వహించారు. వివిధ దేశాల సైన్యాలు కలిసి పనిచేస్తూ వ్యూహాత్మక నైపుణ్యాలను పరస్పరం పంచుకున్నాయి. ముఖ్యంగా గినియా దేశ సైనికులతో కలిసి భారత బలగాలు సంయుక్తంగా శిక్షణ పొందడం విశేషంగా నిలిచింది. ఇలాంటి విన్యాసాల ద్వారా సైన్యాల మధ్య సమన్వయం, పరస్పర నమ్మకం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదం, భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ తరహా శిక్షణలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.


భారత్ ఆఫ్రికా దేశాలతో రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించింది. గ్లోబల్ భద్రతలో కీలక భాగస్వామిగా నిలవాలన్న లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు ఈ విన్యాసం ద్వారా భారత్--ఆఫ్రికా సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంయుక్త కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ప్రపంచ భద్రత, శాంతి స్థాపనలో భారత సైన్యం తన పాత్రను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉందని ఈ విన్యాసం మరోసారి నిరూపించింది.



# చర్చలు నిలిచిపోవడంతో యుద్ధ భయం

**ఇరాన్--అమెరికా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ ముదురుతున్నాయా?**

**సైన్యాలు హై అలర్ట్‌లోకి**



**తెహ్రాన్, మే 02**

మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇరాన్--అమెరికా మధ్య జరుగుతున్న చర్చలు ముందుకు సాగకపోవడంతో పరిస్థితి అనిశ్చితంగా మారింది. చర్చలు ఎప్పుడు జరుగుతాయో, జరుగుతాయో లేదో స్పష్టత లేకపోవడంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో, ఈ పరిణామాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఒప్పందం రద్దయితే మళ్లీ యుద్ధం ప్రారంభమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ అంశంపై ఇరాన్ అధికార వర్గాలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ జాఫర్ అసాది మాట్లాడుతూ, అమెరికాతో యుద్ధం జరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఒప్పందాల విషయంలో అమెరికా ఆసక్తి చూపడం లేదని, ద్వైపాక్షిక అంశాలపై చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. అమెరికా తీసుకుంటున్న తాజా నిర్ణయాలు, ప్రకటనలు చూస్తే పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. చమురు ధరలను ప్రభావితం చేయడం, అంతర్జాతీయ గందరగోళాన్ని తగ్గించుకోవడం కోసం అమెరికా ఈ చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో యుద్ధం తప్పదనే భావన పెరుగుతోందని, అందుకు తమ సైన్యం పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. సైనిక దళాలు హై అలర్ట్‌లో ఉన్నాయని, ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన చర్చల సందర్భంగా ఇరాన్ చేసిన ప్రతిపాదనలను డోనాల్డ్ ట్రంప్ తిరస్కరించడం ఈ ఉద్రిక్తతలకు మరింత ఊపిరినిచ్చింది. ఈ పరిణామాలతో ఇరాన్ నుంచి కఠినమైన ప్రకటనలు వెలువడుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# బతుకమ్మకుంట చెరువేనని హైడ్రా స్పష్టం

**- చారిత్రక ఆధారాలు, శాటిలైట్ చిత్రాలతో వివరణ**

**- కోర్టు ఆదేశాల మేరకు గేట్లు, బోర్డుల తొలగింపు**

**- చెరువులు ప్రజల సొత్తు అంటూ కమిషనర్ వ్యాఖ్య**




**హైదరాబాద్, మే 02**

అంబర్‌పేటలోని బతుకమ్మకుంట ముమ్మాటికీ చెరువేనని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ అంశంపై వస్తున్న వార్తలు, వదంతులకు ముగింపు పలుకుతూ శాటిలైట్ చిత్రాలు, చారిత్రక ఆధారాలను విడుదల చేశారు. హైడ్రా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన కమిషనర్, 1975 ఇరిగేషన్ రికార్డుల్లో బతుకమ్మకుంటను చెరువుగా పేర్కొన్నట్లు వివరించారు. సర్వే నంబర్ 563/1లో సుమారు 9.19 ఎకరాల మేర చెరువు ఉందని, కట్ట 563/2లో ఉన్నట్లు రెవెన్యూ, జీహెచ్ఎంసీ రికార్డులు వెల్లడిస్తున్నాయని చెప్పారు.

అలాగే 1971 సర్వే ఆఫ్ ఇండియా చిత్రాలు, 1989 నాసా ల్యాండ్‌సాట్ శాటిలైట్ చిత్రాలను మీడియాకు విడుదల చేసి వివరించారు. పాత ఫోటోలు, తాజా చిత్రాలను పోల్చుతూ ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. బతుకమ్మకుంటపై తుది తీర్పు వచ్చే వరకు ఎవరూ యాజమాన్యం ప్రకటించకూడదన్న నిబంధనల మేరకు గేట్లు, బోర్డులను తొలగించినట్లు తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ తొలగిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సుప్రీంకోర్టుకు తెలియజేసినట్లు చెప్పారు.

చెరువులు ప్రజల సొత్తని, ప్రైవేట్ లేదా ప్రభుత్వ భూమిగా చూడకుండా వాటిని రక్షించాల్సిన బాధ్యత అందరిదని కమిషనర్ అన్నారు. నీటి స్థాయి తగ్గినప్పుడు మాత్రమే వ్యవసాయానికి అనుమతి ఉంటుందని, చెరువు స్వరూపాన్ని మార్చే నిర్మాణాలు అనుమతించబోవడం లేదని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటివరకు 2093 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలు, నాలాలు, పార్కులు, రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించినట్లు చెప్పారు. ఈ భూముల విలువ సుమారు రూ. 80 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు.

మొదటి దశలో ఆరు చెరువుల పునరుద్ధరణ చేపట్టగా, రెండో దశలో మరో 14 చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని చెరువులన్నింటినీ గుర్తించి సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. చెరువుల వద్ద నివాసాలు కోల్పోయిన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆక్రమణల తొలగింపులో ముందుగా నోటీసులు ఇచ్చి, గడువు ఇచ్చి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.




# కిశోర బాలికల కోసం 'స్నేహ సమ్మర్ క్యాంప్స్' ప్రారంభం

**రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఘనంగా ప్రారంభమైన కార్యక్రమం**

**- ఆరోగ్యం, భద్రత, విద్యపై సమగ్ర అవగాహన**

**- బాలికల సాధికారతకు ప్రత్యేక శిక్షణలు**

**డెస్క్, మే 02:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కిశోర బాలికల కోసం 'స్నేహ సమ్మర్ క్యాంప్స్' ఘనంగా ప్రారంభమయ్యాయి. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ ఆధ్వర్యంలో ఈ క్యాంపులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడుతున్నాయి. మే 2 నుంచి జూన్ 10 వరకు కొనసాగనున్న ఈ క్యాంపుల్లో టీనేజ్ బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. వారి సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేశారు. ఆరోగ్యం, భద్రత, విద్య, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నారు. క్యాంప్‌లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు, గ్రామాలను బాలికలకు సురక్షిత ప్రదేశాలుగా తీర్చిదిద్దే అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. బాలికలు ఎదుర్కొనే వ్యక్తిగత, సామాజిక సవాళ్లను గుర్తించి పరిష్కార మార్గాలపై అవగాహన పెంపొందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ అలవాట్లు, పొదుపు ప్రాముఖ్యతపై కూడా శిక్షణ ఇస్తున్నారు. శారీరక వ్యాయామం, క్రీడలు, యోగా వంటి అంశాలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకర జీవనశైలిపై దృష్టి సారిస్తున్నారు. విద్య ప్రాముఖ్యత, కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైబర్ భద్రత, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంచుతున్నారు. బాలికల సాధికారతకు భాగంగా 18 సంవత్సరాల బాలికలకు సైకిల్ శిక్షణ అందిస్తున్నారు. క్యాంప్ ముగింపు సందర్భంగా తల్లిదండ్రులతో కలిసి కృతజ్ఞత కార్యక్రమాలు, పిల్లల గ్రామ సభలు నిర్వహించి బాల్య వివాహాల నిరోధం, విద్య ప్రోత్సాహంపై నిర్ణయాలు తీసుకునేలా చర్యలు చేపడుతున్నారు. కీలక శాఖల సమన్వయంతో జరుగుతున్న ఈ క్యాంపుల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, సురక్షితమైన భవిష్యత్తు నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.



మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం www.prajagalam.in



# సిద్దిపేటలో హనుమాన్ సిద్ది మహా యాగం

- మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొని ఆధ్యాత్మిక సందేశం
- దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో విశిష్ట కార్యక్రమం
- భక్తి, ధైర్యానికి హనుమంతుడు ప్రేరణ అని హరీశ్ రావు





**సిద్దిపేట, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన భవిష్యత్ బ్రహ్మ హనుమాన్ సిద్ది మహా యాగం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేటలో ఆంజనేయ స్వామి మాలకు అంకురార్పణ జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. హనుమాన్ పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో ఇలాంటి మహా యాగం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సిద్దిపేటలో ఈ యాగం జరగడం ప్రాంతానికి గౌరవంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ యాగంలో సుందరకాండ యజ్ఞం, 72 గంటల పాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణం, లక్ష సార్లు పారాయణం వంటి విశిష్ట కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. హనుమాన్ భక్తుల రూపంలో హనుమంతుడిని విశ్వవ్యాప్తం చేయాలన్న స్వామీజీ లక్ష్యం అభినందనీయం అని కొనియాడారు.సిద్దిపేటలో ప్రతి సంవత్సరం హనుమాన్ మాలలు వేల సంఖ్యలో ధరించబడుతున్నాయని, దేశంలోనే అత్యధికంగా హనుమాన్ మాలలు ధరించే భక్తులు ఇక్కడ ఉన్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ విజయానికి దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులు కారణమని అన్నారు. స్వామీజీ భక్తులకు సౌలభ్యం కల్పించేందుకు స్వయంగా సిద్దిపేటకు వచ్చి మాల ధారణ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని చెప్పారు. భక్తుల మాల విరమణను కూడా ఆయన చేతుల మీదుగా నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తుందని వివరించారు. సిద్దిపేట మట్టికి ప్రత్యేకమైన మహత్యం ఉందని, ఇక్కడ ప్రారంభమైన కార్యక్రమాలు విజయవంతమవుతాయని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కూడా ఈ నేల నుంచి ప్రారంభమైందని గుర్తుచేశారు.దేశంలోని ప్రముఖ ఆలయాల్లో సిద్దిపేట భక్తులు సేవలందిస్తున్నారని, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సేవలో ముందంజలో ఉన్నారని అన్నారు. భక్తితో హనుమంతుడిని స్మరిస్తే మనోధైర్యం పెరుగుతుందని, కష్టాలు దూరమవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తరించాలని, సమాజానికి శాంతి, ధైర్యం అందించాలని హరీశ్ రావు ఆకాంక్షించారు.

# కోదాడలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం

- సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ దిశానిర్దేశం
- శానిటేషన్ నుంచి వైద్య రంగం వరకు ప్రాధాన్యత
- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచనలు

**కోదాడ, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని శానిటేషన్, త్రాగునీరు, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ 'అరైవ్... అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రమాదాలను తగ్గించడంలో ఇది కీలకంగా ఉంటుందని తెలిపారు.వైద్య సేవల మెరుగుదలపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, కోదాడ ఏరియా ఆసుపత్రి అప్‌గ్రేడేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యువత ప్రోత్సాహంపై కూడా దృష్టి పెట్టారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.అభివృద్ధి పనులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# జనగామలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచన
- కేంద్రాల్లో పారదర్శకత, 48 గంటల్లో చెల్లింపులపై దృష్టి
- ఎండల నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదేశాలు



**జనగామ, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను కఠినంగా ఆదేశించారు. శనివారం లింగాల ఘనపురం మండలంలోని చీటూరు, కుందారం గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. తనిఖీ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. టోకెన్ల జారీ, ధాన్యం తూకం, తేమ శాతం పరీక్షలు సరైన విధంగా జరుగుతున్నాయా అనే అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు అనంతరం బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ పనులు ఆలస్యం కాకుండా తగిన హమాలీలు, వాహనాలు అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించకపోతే రైతులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. రైతులు కేంద్రాల్లో గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి రైతు వివరాలను వెంటనే డిజిటల్ పద్ధతిలో నమోదు చేసి, చెల్లింపులు 48 గంటల్లోపు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపుల్లో జాప్యం లేకుండా వ్యవస్థను బలోపేతం చేయాలని, పారదర్శకతను కచ్చితంగా పాటించాలని చెప్పారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, విశ్రాంతి ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులు, సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. సమన్వయంతో పనిచేస్తేనే రైతులకు పూర్తి స్థాయిలో లాభం చేకూరుతుందని చెప్పారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను ఇదే విధంగా పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్పులు తీసుకువస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.



# వికారాబాద్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- 99 రోజుల కార్యాచరణపై సమీక్ష
- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని పిలుపు



**వికారాబాద్, మే 02 మన ప్రజాగళం న్యూస్:** వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళిక ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు చేరుకుంటోందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను నమోదు చేస్తున్నారని చెప్పారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్య సేవలు వంటి మౌలిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు.

# నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహణకు ఆదేశాలు

- ఇన్విజిలేటర్లు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచన
- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**గద్వాల, మే 02 మన ప్రజాగళం న్యూస్ :**జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం గద్వాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాల్లో ఇన్విజిలేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సూచనలు చేశారు. జిల్లాలో నీట్ పరీక్ష కోసం నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సీఎస్‌లు, అబ్జర్వర్లు, తహసీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి గదిలో 24 మంది అభ్యర్థులకు ఇద్దరు ఇన్విజిలేటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఉండకూడదని, చిన్న తప్పిదం కూడా అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని, ఒకసారి లోపలికి వెళ్లిన తర్వాత పరీక్ష ముగిసే వరకు బయటకు అనుమతి ఉండదని తెలిపారు. హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ప్రవేశం కల్పించాలని సూచించారు. అభ్యర్థులు నిబంధనలను ముందుగానే తెలుసుకుని వాటికి అనుగుణంగా సిద్ధమై రావాలని సూచించారు. షూస్ ధరించకుండా స్లిప్పర్లు వేసుకుని రావాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్ నింపే సమయంలో తప్పులు జరగకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా మార్గనిర్దేశం చేయాలని చెప్పారు.పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు పాల్గొన్నారు. నీట్ పరీక్షను సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.

# చదువుతోపాటు కళల్లోనూ రాణించాలి



**గద్వాల, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళల్లోనూ ప్రతిభ కనబర్చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గద్వాల బాలభవన్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలభవన్ వ్యవస్థాపకులు, స్వాతంత్ర సమరయోధులు, మాజీ శాసనసభ్యులు పాగ పుల్లారెడ్డి 107వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలతో సమయం వృథా చేయకుండా బాలభవన్‌లో అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం, చిత్రలేఖనం వంటి కళల్లో శిక్షణ పొందితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఒకే రంగంలో కాకుండా భిన్న రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. నేర్చుకున్న కళలను వేదికలపై ధైర్యంగా ప్రదర్శిస్తూ స్టేజ్ ఫియర్‌ను దూరం చేసుకోవాలని సూచించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా త్వరలో విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బాలభవన్‌లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి లక్ష్యాలు, ఆసక్తుల గురించి తెలుసుకున్నారు. బాలభవన్ పర్యవేక్షకులు శిక్షణ వివరాలు, పూర్వ విద్యార్థుల విజయాలను వివరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య లక్ష్యం
- ఆధునిక సదుపాయాలతో సమగ్ర విద్యా వేదిక





**భద్రాద్రి కొత్తగూడెం, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గంలో విద్యా అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. దుమ్ముగూడెం మండలం బండి రేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించబడుతున్న ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు సమగ్ర విద్యా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, హాస్టల్ సౌకర్యాలు, క్రీడా వేదికలు, డిజిటల్ లెర్నింగ్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి వివరించారు. దీని ద్వారా గ్రామీణ విద్యార్థులు నగర స్థాయి విద్యను పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. స్థానికంగా ఉన్న విద్యా లోటును భర్తీ చేయడంలో ఈ పాఠశాల కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఈ సంస్థ ఉపయోగపడనుందని అభిప్రాయపడ్డారు. పాఠశాల నిర్మాణం పూర్తయ్యిన తర్వాత ప్రాంతీయ విద్యా రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

# సైబరాబాద్‌లో చెరువుల పునరుద్ధరణ పనులు వేగం

- 15 చెరువుల్లో నీటి మొక్కల తొలగింపు కొనసాగింపు
- దోమల పెరుగుదల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- దశలవారీగా మెరుగుదల కనిపిస్తున్నదని అధికారులు వెల్లడి

**హైదరాబాద్, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** సైబరాబాద్ పరిధిలో చెరువుల పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పలు చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం, నిల్వ నీరు తగ్గించడం లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం సైబరాబాద్‌లోని వివిధ జోన్లలో ఉన్న 15 చెరువుల్లో నీటి మొక్కల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. చెరువుల్లో పెరిగిన వాటర్ హైసింథ్ మొక్కలను తొలగించడం ద్వారా నీటి చలనం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యలతో చెరువులలో నీరు నిల్వ ఉండే పరిస్థితి తగ్గి, శుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా దోమల పెరుగుదలను నియంత్రించడంలో ఇది కీలకంగా మారనుందని పేర్కొన్నారు. చెరువుల పరిసర ప్రాంతాల్లో కూడా శుభ్రత పనులు చేపడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలన్నదే లక్ష్యంగా ఉందన్నారు. పనులను దశలవారీగా అమలు చేస్తూ, నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని చెరువుల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని వెల్లడించారు. సైబరాబాద్ ప్రాంతంలో శుభ్రమైన చెరువులు, మెరుగైన పర్యావరణం కోసం ఈ చర్యలు కీలకంగా మారనున్నాయి. ప్రజలు కూడా చెరువుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు కోరుతున్నారు.




# హనుమకొండలో డ్రగ్స్ వ్యతిరేకంగా భారీ అవగాహన ర్యాలీ

- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం
- కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో ప్రారంభం
- యువత భవిష్యత్తు కోసం "సే నో టు డ్రగ్స్" సందేశం



**హనుమకొండ, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** హనుమకొండలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "సే నో టు డ్రగ్స్" అంశంపై నిర్వహించిన ఈ భారీ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదాలత్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ఈ ర్యాలీ నగరంలో చైతన్యాన్ని రేకెత్తించింది. ఈ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్‌పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలోనే అధికారులు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అత్యవసరతను ప్రస్తావించారు.

డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబ వ్యవస్థను, సమాజ నిర్మాణాన్ని కూడా దెబ్బతీస్తుందని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్త పడాలని, విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నగర వీధుల్లో చైతన్యాన్ని కల్పించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్యను కేవలం పోలీసులే కాదు, సమాజం మొత్తం కలిసి ఎదుర్కోవాలని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన పెంచుతున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీలు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆశా వర్కర్లు, ఈగల్ టీం సభ్యులు కూడా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ సమస్యను పూర్తిగా నివారించగలమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.






# ధర్మపురిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం

- పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్
- గ్రామాల వారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు
- సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధికి ఊతం



**జగిత్యాల, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి గ్రామానికి అధికారులు వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు గ్రామాల వారీగా పర్యటిస్తూ సమస్యలను నమోదు చేస్తున్నారని మంత్రి వివరించారు. రేషన్ కార్డులు, రహదారులు, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల లోపాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రజల వద్దకే ప్రభుత్వం చేరుకునే విధంగా రూపొందించిన ఈ ప్రణాళికలో ప్రతి సమస్యను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి పంపించి, అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని సీఎం స్పష్టంగా ఆదేశించినట్లు తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురిలో సుమారు 450 కోట్ల అంచనాలతో ఘాట్లు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. తొలి విడతగా రూ.115 కోట్లు విడుదలైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, డిగ్రీ కాలేజీ మంజూరు చేసినట్లు వెల్లడించారు. గత రెండున్నరేళ్లలో రైతు బీమా, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాల ద్వారా వేలాది మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని మంత్రి వివరించారు. వ్యవసాయ యంత్రాల పంపిణీ, గృహాల మంజూరు, ఉచిత విద్యుత్, పెన్షన్ పథకాలు, కళ్యాణ లక్ష్మి వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువైనట్లు చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీతో పాటు సంక్షేమ పథకాల అమలు వేగంగా కొనసాగుతోందని, ప్రతి అర్హుడికి ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. మక్కజొన్న రైతులకు మద్దతు ధర అందించేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల అభివృద్ధికి కొత్త ఊతం లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పెంట్లవెల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులతో ముఖాముఖి
- జటప్రోల్‌లో యంగ్ ఇండియా పాఠశాల పనుల పరిశీలన
- నాణ్యతలో రాజీ లేకుండా పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు



**నాగర్‌కర్నూల్ జిల్లా, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** పెంట్లవెల్లి మండలంలోని మాధవస్వామి నగర్ గ్రామపంచాయతి శివారులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న ధరలు, తేమ శాతం, నిల్వ, రవాణా సమస్యలపై మంత్రి వివరాలు సేకరించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జటప్రోల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు. ఈ పాఠశాల ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందుతున్నదని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని గుత్తేదారులకు స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సదుపాయాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రైతుల సంక్షేమం, విద్యా అభివృద్ధి రెండింటికీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# నాంపల్లిలో ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆదేశాలు

**హైదరాబాద్, మే 02 మన ప్రజాగళం న్యూస్ :** రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరింపుపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి టీ దశరథ్, సహాయ ఈఆర్‌ఓలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలతో విస్తృతంగా చర్చలు జరిపారు. 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లందరినీ 2002 జాబితాతో అనుసంధానం చేయాలని సూచించారు పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని పేర్కొంటూ, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, దీనికి రాజకీయ పార్టీల బీఎల్‌ఏల సహకారం తీసుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. డెడ్, మల్టిపుల్ ఎంట్రీలు, షిఫ్టెడ్ ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీవీఐపీ, వీఐపీ ఓటర్లను కూడా గుర్తించాలని సూచించారు. నాంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం మ్యాపింగ్ శాతం 31.11 మాత్రమే ఉందని పేర్కొంటూ, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి వాటిని సాధించేలా చర్యలు చేపట్టాలని ఏఈఆర్‌ఓలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిటీ ప్లానర్, బీఎల్‌వో సిబ్బంది పాల్గొన్నారు. ఓటర్లందరూ సహకరించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# హెల్త్

## ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగంతో పోషక భద్రతకు బలమైన అడుగు

- పోషకాహార లోపాల తగ్గింపులో కీలక మార్పు
- ప్రజా పంపిణీ వ్యవస్థలో విస్తృత అమలు
- ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా చర్యలు



**మన ప్రజాగళం న్యూస్ :** దేశవ్యాప్తంగా పోషకాహార లోపాలు పెద్ద సమస్యగా మారిన నేపథ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం వేగంగా పెరుగుతోంది. సాధారణ బియ్యంలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలను కలిపి తయారు చేసే ఈ ప్రత్యేక బియ్యం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా పేద వర్గాలు, మధ్యతరగతి కుటుంబాలు, గ్రామీణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతోంది. ఫోర్టిఫైడ్ బియ్యంలో ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ పన్నెండు వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో రక్తహీనతను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పిల్లల్లో ఎదుగుదల మెరుగుపడటానికి, గర్భిణీల ఆరోగ్యం స్థిరంగా ఉండటానికి ఈ బియ్యం ఎంతో సహాయపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో అనేక ప్రాంతాల్లో మహిళలు, చిన్నపిల్లలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో ఇది సమర్థ పరిష్కారంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ దుకాణాల్లో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు కూడా ఇదే బియ్యం అందిస్తున్నారు. దీని వల్ల చిన్న వయస్సులోనే పిల్లలకు అవసరమైన పోషకాలు చేరే అవకాశం పెరుగుతోంది. ఈ విధానం ద్వారా భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఎదగాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ బియ్యం తయారీ ప్రక్రియలో ప్రత్యేకంగా తయారు చేసిన పోషక గింజలను సాధారణ బియ్యంలో కలుపుతారు. ఈ గింజల్లో విటమిన్లు, ఖనిజాలు ముందుగానే చేర్చబడతాయి. వంట సమయంలో ఇవి సాధారణ బియ్యంతో కలిసిపోతాయి. రుచి, వాసనలో పెద్దగా మార్పు లేకపోవడం వల్ల ప్రజలు దీనిని సులభంగా స్వీకరిస్తున్నారు. అందువల్ల ఇది రోజువారీ ఆహారంలో భాగమవుతోంది. అయితే కొందరు ఫోర్టిఫైడ్ బియ్యం పై అపోహలు వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయనే సందేహాలు వినిపిస్తున్నాయి. కానీ నిపుణుల ప్రకారం ఇది పూర్తిగా సురక్షితమైనది. సరైన ప్రమాణాలు పాటించి తయారు చేసిన బియ్యం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వారు స్పష్టం చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్రక్రియ జరుగుతుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే, ఫోర్టిఫైడ్ బియ్యం దేశంలో పోషకాహార లోపాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజల్లో అవగాహన పెరుగుతున్న కొద్దీ దీని వినియోగం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## నేరేడు పండ్లు... మధుమేహ నియంత్రణకు సహజ వరం

- రక్తంలో చక్కెర నియంత్రణకు సహజ సహాయం
- జీర్ణక్రియ మెరుగుదలకు ఉత్తమ ఫలం
- వేసవిలో శరీరానికి శక్తినిచ్చే పండ్లు



**మన ప్రజాగళం న్యూస్ :** వేసవి కాలంలో లభించే నేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఫలాలుగా గుర్తింపు పొందాయి. నల్లని రంగులో కనిపించే ఈ పండ్లు తియ్యగా, కొద్దిగా తియ్యదనం కలిగిన రుచితో ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా లభించే ఈ పండ్లు పోషకాలతో నిండిపోయి ఉంటాయి. శరీరానికి అవసరమైన అనేక ప్రయోజనాలు అందించే సహజ ఆహారంగా ఇవి గుర్తించబడ్డాయి. నేరేడు పండ్లు ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడేవారికి ఇది ఎంతో ఉపయోగకరంగా భావిస్తారు. నేరేడు గింజల పొడిని కూడా చాలామంది ఉపయోగిస్తుంటారు. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నేరేడు పండ్లలో ఉండే ఫైబర్ శరీరంలో జీర్ణ ప్రక్రియను సక్రమంగా నడిపిస్తుంది. కడుపు సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. అందువల్ల రోజువారీ ఆహారంలో వీటిని చేర్చడం మంచిదని సూచిస్తున్నారు. నేరేడు పండ్లలో విటమిన్ సి, ఇనుము వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రక్తహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడంలో కూడా ఇవి ఉపయోగపడతాయి. అయితే నేరేడు పండ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. అధికంగా తీసుకుంటే కడుపు సమస్యలు కలిగే అవకాశం ఉంది. అలాగే శుభ్రంగా కడిగి తీసుకోవడం అవసరం. గింజలను కూడా సరైన విధంగా ఉపయోగించాలి. అప్పుడు మాత్రమే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చు. మొత్తంగా చూస్తే, నేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ ఫలాలు. వేసవిలో శరీరానికి శక్తిని అందిస్తూ అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆరోగ్యవంతమైన జీవనానికి ఈ పండ్ల వినియోగం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# బిజినెస్

## హెచ్‌యూఎల్ ధరల పెంపు..

- సామాన్యుడికి భారం




**హైదరాబాద్, మే 2, 2026 మన ప్రజాగళం న్యూస్ :** సామాన్య వినియోగదారులపై మరో ధరల భారం పడబోతోంది. ప్రముఖ ఎఫ్ఎంసీజీ సంస్థ హిందూస్థాన్ యూనీలీవర్ తమ ఉత్పత్తుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. సబ్బులు, షాంపూలు, డిటర్జెంట్లు వంటి నిత్యావసర వస్తువులు ఇకపై మరింత ఖరీదవనున్నాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. అలాగే ప్లాస్టిక్, రసాయనాలు వంటి ముడిసరుకుల ధరలు 8 నుంచి 10 శాతం వరకు పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. పెరిగిన వ్యయాలను తట్టుకోవడం కష్టంగా మారడంతో ధరల సర్దుబాటు తప్పనిసరి అయిందని సంస్థ ఉన్నతాధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని ఉత్పత్తులపై 2 నుంచి 5 శాతం వరకు ధరలు పెంచినట్లు సమాచారం. మరికొన్ని ఉత్పత్తుల విషయంలో ధర పెంచకుండా ప్యాకెట్ పరిమాణాన్ని తగ్గించే విధానాన్ని కూడా అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. హిందూస్థాన్ యూనీలీవర్ వంటి పెద్ద సంస్థ ధరలు పెంచితే, ఇతర ఎఫ్ఎంసీజీ కంపెనీలు కూడా అదే దారిలో నడిచే అవకాశముంది. దీంతో మార్కెట్‌లో మొత్తం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం మరింత పెరగవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ఇప్పుడు నేరుగా సామాన్యుడి జేబుపై పడుతోంది. రోజువారీ వినియోగ వస్తువుల ఖర్చులు పెరగడం ప్రజల జీవన వ్యయాన్ని మరింత భారంగా మార్చే అవకాశముంది.

## సిమ్ డీయాక్టివేట్ కాకుండా ఇలా చేయండి



**హైదరాబాద్, మే 2, 2026 మన ప్రజాగళం న్యూస్ :** మొబైల్ వినియోగదారులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన కీలక విషయం వెలుగులోకి వచ్చింది. సిమ్ కార్డు ఎక్కువకాలం వాడకపోతే అది డీయాక్టివేట్ అయ్యే ప్రమాదం ఉందని టెలికాం నిపుణులు హెచ్చరిస్తున్నారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం, ఒక మొబైల్ నంబర్ వరుసగా 90 రోజుల పాటు ఎలాంటి వినియోగం లేకుండా ఉంటే, ఆ నంబర్‌ను టెలికాం కంపెనీలు నిలిపివేయవచ్చు. అవుట్‌గోయింగ్ కాల్స్, డేటా వినియోగం లేదా రీఛార్జ్ లేకపోతే ఆ సిమ్‌ను డిస్‌కనెక్ట్ చేసే అధికారం కంపెనీలకు ఉంటుంది. ఒకసారి డీయాక్టివేట్ అయితే అదే నంబర్‌ను మళ్లీ పొందడం చాలా కష్టం. అంతేకాకుండా, ఆ నంబర్‌ను కొత్త వినియోగదారులకు కేటాయించే అవకాశం కూడా ఉంటుంది. అయితే సిమ్ యాక్టివ్‌గా ఉంచుకోవడానికి పెద్ద మొత్తంలో రీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదు. కేవలం రూ.20 లోపే ఖర్చుతో కూడా మీ నంబర్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి కనీసం రూ.10 లేదా రూ.19 టాక్‌టైమ్ రీఛార్జ్ చేయడం సరిపోతుంది. అదేవిధంగా, కనీసం నెలకోసారి ఆ నంబర్ నుంచి ఒక కాల్ చేయడం లేదా ఒక మెసేజ్ పంపడం ద్వారా కూడా సిమ్ యాక్టివ్‌గా ఉంటుంది. ఇలా చేస్తే టెలికాం కంపెనీల రికార్డుల్లో ఆ నంబర్ వినియోగంలో ఉందని నమోదు అవుతుంది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా వంటి సంస్థలు చిన్న టాక్‌టైమ్ ప్లాన్లను అందిస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోవడం ద్వారా మీ సిమ్ కార్డును సులభంగా యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలు, సోషల్ మీడియా వంటి సేవలు మీ మొబైల్ నంబర్‌కు లింక్ అయి ఉంటే, ఆ సిమ్ డీయాక్టివేట్ అయితే సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే సెకండరీ సిమ్ అయినా సరే, క్రమం తప్పకుండా రీఛార్జ్ చేస్తూ యాక్టివ్‌గా ఉంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## గ్యాస్ బుకింగ్‌లో కొత్త నిబంధనలు..

**హైదరాబాద్, మే 2 మన ప్రజాగళం న్యూస్ :** ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు సంస్థలు ధరలు, పంపిణీ విధానాలను సమీక్షించే క్రమంలో, మే 1 నుంచి కొన్ని కీలక మార్పులను అమలు చేస్తున్నారు. ఈ మార్పులు వినియోగదారుల భద్రతతో పాటు పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా తీసుకువచ్చినవిగా తెలుస్తోంది. ముఖ్యంగా సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ అథెంటికేషన్ కోడ్ విధానాన్ని తప్పనిసరి చేశారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పుడు వినియోగదారుడి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక కోడ్ వస్తుంది. డెలివరీ బాయ్ వచ్చినప్పుడు ఆ కోడ్ చెప్పిన తరువాతే సిలిండర్ అందజేస్తారు. ఈ విధానం వల్ల అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట పడుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే కేవైసీ ప్రక్రియను కూడా కఠినతరం చేశారు. ఆధార్ వివరాలు, ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు సబ్సిడీ నిలిపివేయబడే అవకాశం ఉంది. అందుకే వినియోగదారులు తమ వివరాలను వెంటనే నవీకరించుకోవాలని సూచిస్తున్నారు. డిజిటల్ సేవలను కూడా మరింత ప్రోత్సహిస్తున్నారు. ఇప్పుడు గ్యాస్ బుకింగ్ కోసం ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా మొబైల్ యాప్, వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. చెల్లింపులు కూడా ఆన్‌లైన్‌లోనే పూర్తిచేయవచ్చు. వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్‌కు మొబైల్ నంబర్ లింక్ అయిందో లేదో పరిశీలించుకోవాలి. సబ్సిడీ పొందాలంటే ఆధార్ సీడింగ్ పూర్తి చేయడం తప్పనిసరి. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత సంస్థల కస్టమర్ సర్వీస్‌ను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

## బంగారం మళ్లీ పెరుగుదల..



**హైదరాబాద్, మే 2, 2026 మన ప్రజాగళం న్యూస్ :** పసిడి ప్రియులకు ఒకరోజు ఊరటనిచ్చిన బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. నిన్న తగ్గిన ధరలు ఈ రోజు మళ్లీ పెరగడంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మార్కెట్‌లో ఈరోజు ఉదయం 10 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,50,930కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం రూ.1,38,350 వద్ద ట్రేడ్ అవుతుండగా, 18 క్యారెట్ల బంగారం రూ.1,13,200 వద్ద కొనసాగుతోంది. నిన్నటి ధరలతో పోలిస్తే 24 క్యారెట్లపై రూ.330, 22 క్యారెట్లపై రూ.300, 18 క్యారెట్లపై రూ.250 చొప్పున పెరుగుదల నమోదైంది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, బెంగళూరు నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,50,930గా ఉండగా, ఢిల్లీలో రూ.1,51,230, చెన్నైలో రూ.1,52,730 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక వెండి ధరలు మాత్రం బంగారానికి భిన్నంగా భారీగా పెరుగుతున్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 100 గ్రాముల వెండిపై రూ.1,000, కిలోపై రూ.10,000 పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి రూ.26,500 వద్ద, కిలో వెండి రూ.2,65,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిస్థితులు, డాలర్ మారకం విలువల్లో హెచ్చుతగ్గులు, భౌగోళిక ఉద్రిక్తతలు వంటి అంశాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. సమీప భవిష్యత్తులో ఈ ధరలు మరింత మారే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సేవలకు బ్రేక్



**హైదరాబాద్, మే 2, 2026 మన ప్రజాగళం న్యూస్ :** అమెరికాలో ఇంధన ధరల పెరుగుదల ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ అన్ని ఫ్లైట్ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే సంస్థ కార్యకలాపాలకు పూర్తిస్థాయిలో ముగింపు పలుకనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్న సంస్థకు విమాన ఇంధన ధరల పెరుగుదల పెద్ద దెబ్బగా మారింది. పరిస్థితులు మరింత క్లిష్టంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సంస్థ తెలిపింది. “మా అన్ని విమాన సర్వీసులను రద్దు చేశాం. ప్రయాణికులు ఎయిర్‌పోర్టులకు రావద్దు” అని సంస్థ మాతృసంస్థ ప్రకటించింది. కస్టమర్ సేవలు కూడా ప్రస్తుతం అందుబాటులో లేవని వెల్లడించింది. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు రీఫండ్ ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని సంస్థ తెలిపింది. సంస్థ అధ్యక్షుడు, సీఈఓ డేవ్ డేవిస్ మాట్లాడుతూ.. ఇంధన ధరల ఆకస్మిక పెరుగుదల కారణంగా పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందన్నారు. సంస్థను కొనసాగించడానికి భారీగా నిధులు అవసరమని, కానీ ఆ స్థాయిలో నిధులు సమీకరించే అవకాశం లేదని తెలిపారు. ఇరాన్‌తో యుద్ధ పరిస్థితులు తీవ్రతరమైన తర్వాత అమెరికాలో విమాన ఇంధన ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. దీంతో అనేక ఎయిర్‌లైన్స్ తమ లాభాల అంచనాలను తగ్గించుకోవాల్సి వచ్చింది. కొత్త పెట్టుబడులు, విస్తరణ ప్రణాళికలకు కూడా బ్రేక్ పడింది. ఇప్పటికే అప్పుల భారం, నిర్వహణ లోపాల కారణంగా ఈ సంస్థ 2024లోనే దివాలా ప్రకటించింది. ఆ తర్వాత పునర్వ్యవస్థీకరణ ద్వారా తిరిగి సేవలు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో నిలబడలేకపోయింది. సంస్థను రక్షించేందుకు ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిగినప్పటికీ, అవి ఫలితం ఇవ్వలేకపోయాయి. మొత్తానికి, ఇంధన ధరల ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందో స్పిరిట్ ఎయిర్‌లైన్స్ ఉదాహరణగా నిలిచింది. విమానయాన రంగంపై గ్లోబల్ పరిస్థితులు ఎంతటి ప్రభావం చూపుతున్నాయో ఈ పరిణామం స్పష్టంగా చూపిస్తోంది.

# త్రిషకు ఆహ్వానం లేదట..



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ తాజాగా మరో వివాదంతో వార్తల్లో నిలిచింది. నటించిన సినిమా ఆడియో వేడుకకు తనను ఆహ్వానించలేదనే అంశం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు (తెలుగులో 'వీరభద్రుడు')లో త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ఆడియో లాంచ్ ఈవెంట్‌కు చిత్రబృందం మొత్తం హాజరైనప్పటికీ, త్రిష గైర్హాజరు కావడం చర్చకు దారి తీసింది.మొదట ఆమె ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటోందని నెటిజన్లు విమర్శలు చేయగా, అసలు విషయం తర్వాత వెలుగులోకి వచ్చింది. ఆడియో లాంచ్‌కు త్రిషకు ఆహ్వానం అందలేదని తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా వెల్లడించింది.సినిమా టీమ్ విడుదల చేసిన తన ఫస్ట్ లుక్ వీడియోపై ఒక నెటిజన్ చేసిన ప్రశంసకు స్పందిస్తూ, "నేనూ ఈ సినిమాలో ఉన్నానని మర్చిపోయాను.. కనీసం ఇప్పుడు గుర్తు చేసినందుకు థ్యాంక్స్" అంటూ సెటైరికల్‌గా కామెంట్ చేసింది. అలాగే మరో కామెంట్‌కు స్పందిస్తూ "నా ఇన్విటేషన్ ఎక్కడో మిస్ అయ్యి ఉండొచ్చు" అని చెప్పడం ద్వారా తనను పిలవలేదని స్పష్టం చేసింది.ఈ పరిణామంపై త్రిష అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోస్టర్లలో ఆమె పేరు ఉంచి, ఆడియో వేడుకకు పిలవకపోవడం అవమానకరమని విమర్శిస్తున్నారు. "ఒక స్టార్ హీరోయిన్‌ను ఇలా నిర్లక్ష్యం చేస్తారా?" అంటూ సోషల్ మీడియాలో ఫైరవుతున్నారు.ఇదే సమయంలో ఈ వివాదంపై హీరో సూర్య లేదా చిత్రబృందం స్పందిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి, సినిమా రిలీజ్‌కు ముందు ఈ వివాదం మరింత హాట్ టాపిక్‌గా మారింది.

# మహేష్ మేనకోడలు జాహ్నవి ఫోటోలు వైరల్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుటుంబం నుంచి మరో యువ వారసురాలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఆయన సోదరి మంజుల ఘట్టమనేని కుమార్తె జాహ్నవి స్వరూప్ తాజా ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.ఇప్పటికే కొన్ని యాడ్ వీడియోల ద్వారా ప్రేక్షకులకు పరిచయమైన జాహ్నవి, ఇప్పుడు తన లేటెస్ట్ లుక్స్‌తో మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. బ్లాక్ డ్రెస్‌లో సింపుల్‌గా కనిపించినా, హీరోయిన్లకు ఏమాత్రం తీసిపోని అందంతో మెప్పిస్తోంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు "ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరోయిన్ రెడీ అవుతోంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు.జాహ్నవికి కెమెరా కొత్త కాదు. చిన్న వయసులోనే ఆమె మనసుకు నచ్చింది సినిమాలో బాలనటిగా కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. ఆ సినిమా ద్వారా తన తల్లి దర్శకత్వంలోనే ఆమె మొదటిసారి తెరపై కనిపించింది.మంజుల ఘట్టమనేని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ కుమార్తెలో ప్రతిభ ఉన్నప్పటికీ, చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి నెట్టకుండా సాధారణ బాల్యాన్ని ఆస్వాదించనివ్వాలనే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం జాహ్నవి చదువుపై దృష్టి పెట్టిందని, సరైన సమయంలోనే పూర్తి స్థాయి ఎంట్రీ గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు.

# ప్రదీప్ రంగనాథన్ 'ఎల్ఐకే' ఓటీటీలోకి..




యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ నుంచి సినిమా వస్తుందంటేనే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి. తాజాగా ఆయన నటించిన సైంటిఫిక్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'ఎల్ఐకే' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనను అందుకుంది. అయితే ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెట్టి కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది.ఈ సినిమాకు డిజిటల్ హక్కులు ప్రముఖ ఓటీటీ సంస్థ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' సొంతం చేసుకుంది. అధికారికంగా ప్రకటించిన ప్రకారం ఈ చిత్రం మే 6వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా కథాంశం భవిష్యత్ నేపథ్యంతో రూపొందింది. 2040 సంవత్సరంలో ప్రేమ ఎలా మారుతుంది, యువత ఆలోచనా విధానం ఎలా ఉంటుంది అనే అంశాలను సైంటిఫిక్ టచ్‌తో, హాస్యంతో కలిపి చూపించారు.సుమారు 100 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో ఆశించిన స్థాయిలో కలెక్షన్లు రాబట్టలేకపోయింది. అయితే ఓటీటీలో ఈ సినిమా మరింత ఆదరణ పొందే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.ప్రదీప్ రంగనాథన్ తన కామెడీ టైమింగ్‌తో మరోసారి ఆకట్టుకోగా, కృతి శెట్టి గ్లామర్ పాత్రలో సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచింది. యువతను లక్ష్యంగా చేసుకున్న ఈ కథ ఓటీటీలో మంచి స్పందన రాబట్టే అవకాశం ఉంది.

# నిధి అగర్వాల్ షాకింగ్ కామెంట్స్



సినిమా ఇండస్ట్రీలో అందం, ప్రతిభ ఉన్నప్పటికీ అదృష్టం కలిసి రాని హీరోయిన్స్ చాలామందే ఉన్నారు. అయితే అలాంటి పరిస్థితుల్లో కూడా తన క్రేజ్‌ను నిలబెట్టుకున్న నటీమణుల్లో నిధి అగర్వాల్ ఒకరు. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ గ్లామర్ క్వీన్ తాజాగా తన నెలవారీ ఖర్చుల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తెలుగులో 'సవ్యసాచి' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన నిధి అగర్వాల్, 'ఇస్మార్ట్ శంకర్'తో మంచి గుర్తింపు సంపాదించింది. గ్లామర్, నటనతో తక్కువ సమయంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆమె, ఇటీవల పాన్ ఇండియా స్థాయి చిత్రాల్లో కూడా నటించింది. అయితే ఆ సినిమాలు ఆశించిన విజయాన్ని అందించకపోయినా, ఆమెకు ఉన్న ఫాలోయింగ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్ తన ఖర్చుల గురించి మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు వెల్లడించింది. "నెలకు సుమారు రూ.5 లక్షలు ఖర్చవుతుంది" అని చెప్పింది. తన ట్రావెలింగ్, బస, డైట్, జిమ్, ట్రైనర్, పార్లర్ ఖర్చులకే ఈ మొత్తం వెళ్తుందని వివరించింది.అదనంగా మేకప్, హెయిర్ స్టైలింగ్, ఫోటోషూట్ల వంటి ఖర్చులు కొన్ని సందర్భాల్లో ఈవెంట్ నిర్వాహకులు భరిస్తారని, మరికొన్ని సందర్భాల్లో తానే భరించాల్సి వస్తుందని తెలిపింది. ఈ ఖర్చులు స్టార్ హీరోయిన్ల జీవనశైలిలో భాగమేనని ఆమె వ్యాఖ్యానించింది.సక్సెస్‌లు పెద్దగా లేకపోయినా, తన స్టైల్, గ్లామర్‌తో ఎప్పటికప్పుడు ట్రెండ్‌లో ఉండగలగడం నిధి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నాయి.

# జట్టుకు డిస్ట్రాక్షన్ కాకూడదనే ధోనీ నిర్ణయం



**ముంబై, మే 2 మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ 2026 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ మ్యాచ్‌లకు హాజరుకాకపోవడానికి గల అసలు కారణం బయటపడింది. చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ ఈ విషయాన్ని స్పష్టం చేశారు.ధోనీ ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్నప్పటికీ, మ్యాచ్‌ల రోజున స్టేడియానికి రాకపోవడం అభిమానుల్లో సందేహాలు కలిగించింది. అయితే హస్సీ వివరించిన ప్రకారం, జట్టుకు తాను డిస్ట్రాక్షన్ కాకూడదనే ఉద్దేశంతోనే ధోనీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. తాను స్టేడియానికి వస్తే కెమెరాలు, అభిమానుల దృష్టి ఆటగాళ్లపై కాకుండా తనపైకి మళ్లుతుందని భావించాడని తెలిపారు."ధోనీ ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తాడు. తన హాజరు జట్టుపై ప్రభావం చూపుతుందనే ఆలోచనతోనే మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు" అని హస్సీ పేర్కొన్నారు.అయితే మ్యాచ్‌లకు రాకపోయినా, ధోనీ జట్టుకు దూరంగా లేడని ఆయన స్పష్టం చేశారు. ఇంటి నుంచే ప్రతి మ్యాచ్‌ను గమనిస్తూ, ప్రాక్టీస్ సెషన్లలో పాల్గొంటూ ఆటగాళ్లకు సూచనలు ఇస్తున్నాడని చెప్పారు. అతని అనుభవం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు.పిక్క గాయం కారణంగా ఈ సీజన్‌లో ధోనీ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పటికీ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే మైదానంలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సీఎస్‌కే జట్టు ఆరు పాయింట్లతో పట్టికలో మధ్యస్థానంలో కొనసాగుతోంది.

# ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాం..

## - కానీ స్పందన లేదు: సల్మాన్ ఆఘా



**మన ప్రజాగళం న్యూస్ :** ఆసియా కప్ సందర్భంగా భారత్--పాకిస్థాన్ మ్యాచ్‌లో జరిగిన షేక్‌హ్యాండ్ వివాదంపై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా కీలక వ్యాఖ్యలు చేశారు. టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ లేకపోయినా, మ్యాచ్ తర్వాత ఇవ్వాలని భావించి భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లినట్లు తెలిపారు.ఆసియా కప్ మ్యాచ్ రోజున టాస్‌కు ముందు షేక్‌హ్యాండ్ ఉండదని మ్యాచ్ రిఫరీ చెప్పారని ఆఘా వెల్లడించారు. ఆ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదని, ఆటపై దృష్టి పెట్టామని చెప్పారు. అయితే మ్యాచ్ పూర్తయ్యాక కరచాలనం చేయాలని భావించి జట్టు సభ్యులతో కలిసి భారత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లామని పేర్కొన్నారు.కానీ అక్కడికి వెళ్లినప్పుడు డోర్ మూసి ఉన్నదని, భారత ఆటగాళ్ల నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. దీంతో మ్యాచ్ అనంతరం కూడా షేక్‌హ్యాండ్ జరగలేదని అన్నారు. ఇదే పరిస్థితి ఫైనల్ మ్యాచ్‌లో కూడా కొనసాగిందని ఆఘా చెప్పారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్తో టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ లేకపోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ ఘటనకు పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉన్న ఉద్రిక్త పరిస్థితులే కారణమని అప్పుడు వార్తలు వచ్చాయి.ఈ వ్యాఖ్యలతో ఇండో–పాక్ క్రికెట్ సంబంధాలపై మరోసారి చర్చ మొదలైంది. క్రీడలలో రాజకీయాల ప్రభావం ఎంతవరకు ఉండాలి అన్న దానిపై అభిమానులు, విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# వైభవ్‌పై దూకుడు.. జెమీసన్‌కు ఐపీఎల్ షాక్



**జైపూర్, మే 2 మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్‌లో యువ ఆటగాడిపై దూకుడుగా ప్రవర్తించినందుకు కైల్ జెమీసన్పై నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న ఈ కివీస్ పేసర్‌కు ఒక డీమెరిట్ పాయింట్‌తో పాటు అధికారిక హెచ్చరిక జారీ చేశారు. రాజస్థాన్ రాయల్స్తో జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీను ఔట్ చేసిన తర్వాత జెమీసన్ అతని వద్దకు దూసుకెళ్లి రెచ్చగొట్టేలా సంబరాలు చేసుకున్నాడు.ఈ ప్రవర్తన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5ను ఉల్లంఘించిందని నిర్వాహకులు స్పష్టం చేశారు. సహ ఆటగాళ్లను కించపరిచేలా లేదా రెచ్చగొట్టేలా ప్రవర్తించడం ఈ నిబంధన ప్రకారం నిషేధితం.మ్యాచ్ రిఫరీ రాజీవ్ సేథ్ విధించిన శిక్షను జెమీసన్ అంగీకరించాడు. తన తప్పును ఒప్పుకున్నందున ఈ వ్యవహారంపై మరింత విచారణ అవసరం లేకుండా పోయింది.

# ఐపీఎల్‌లో భువీ దుమ్మురేపుతున్నాడు..

## - టీ20 జట్టులోకి తీసుకోండి: సెహ్వాగ్



**ముంబై, మే 2 మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ 2026 సీజన్‌లో భువనేశ్వర్ కుమార్ అద్భుత ఫామ్‌లో కొనసాగుతూ క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్న ఈ అనుభవజ్ఞ పేసర్ 36 ఏళ్ల వయసులోనూ తన పదునైన బౌలింగ్‌తో వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు.ఈ నేపథ్యంలో భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక సూచనలు చేశాడు. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని, ప్రస్తుత ప్రదర్శనను దృష్టిలో పెట్టుకుని భువనేశ్వర్‌ను మళ్లీ భారత టీ20 జట్టులోకి తీసుకోవాలని సెలక్టర్లకు సూచించాడు. "మనం పాత భువనేశ్వర్‌ను మళ్లీ చూస్తున్నాం. కొత్త బంతితోనూ, పాత బంతితోనూ అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు" అని ప్రశంసించాడు.అలాగే జస్‌ప్రీత్ బుమ్రా–భువనేశ్వర్ జోడీని మళ్లీ టీమిండియాలో చూడాలని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఈ జంట గతంలో భారత జట్టుకు ఎన్నో విజయాలు అందించిన సంగతి తెలిసిందే.ప్రస్తుత సీజన్‌లో భువనేశ్వర్ కేవలం 9 మ్యాచ్‌లలోనే 17 వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో నిలిచాడు. గత సీజన్ మొత్తం (2025)లో తీసిన వికెట్ల సంఖ్యను ఈసారి అర్ధ సీజన్‌లోనే అందుకోవడం అతని ఫామ్‌కు నిదర్శనం. ముఖ్యంగా గత ఐదు మ్యాచ్‌లలో నాలుగింటిలో కనీసం మూడు వికెట్లు తీసి తన ప్రభావాన్ని చూపించాడు.ఇక టీ20ల్లోనూ భువనేశ్వర్ అరుదైన ఘనత సాధించాడు. 350 వికెట్లు తీసిన తొలి భారత పేసర్‌గా, మొత్తం మీద రెండో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు 325 టీ20 మ్యాచ్‌లు ఆడి 24.51 సగటుతో 352 వికెట్లు తీసిన అతను, భారత బౌలింగ్‌లో తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలపరుచుకున్నాడు.

# మంధన కెప్టెన్సీకి ధోనీతో పోలిక..

## - కార్తీక్ ప్రశంసలు



**బెంగళూరు, మే 2 మన ప్రజాగళం న్యూస్ :** భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్, ఆర్‌సీబీ మహిళల జట్టు కెప్టెన్ స్మృతి మంధనపై మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆమె నాయకత్వ శైలి తనకు మహేంద్ర సింగ్ ధోనీని గుర్తు చేస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఆర్‌సీబీ విడుదల చేసిన వీడియోలో కార్తీక్ మాట్లాడుతూ.. మంధన తనకు ఎంతో ఇష్టమైన క్రీడాకారిణులలో ఒకరని తెలిపారు. మ్యాచ్ పరిస్థితులను అంచనా వేయడంలో ఆమెకు సహజమైన నైపుణ్యం ఉందని, జట్టు సభ్యులకు పూర్తి స్వేచ్ఛనిస్తూ, అవసరమైనప్పుడు వారికి అండగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి లక్షణాలే గతంలో ధోనీ నాయకత్వంలో చూసినట్టు పేర్కొన్నారు.మంధన సారథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల జట్టు డబ్ల్యూపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టును ఓడించి రెండోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధన నిలిచి జట్టు విజయానికి కీలకంగా నిలిచింది.అంతేకాకుండా, గతేడాది ఐసీసీ మహిళల ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు మంధన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించింది. ఆ టోర్నమెంట్‌లో 434 పరుగులు చేసి భారత జట్టు తొలిసారి ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.